GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 6 | సంచిక : 305 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం : జూన్-26-2024 | పేజీలు : 3

భారీ పేలుడు.. 22 మంది దుర్మరణం

టి మీడియా, జూన్ 25,సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సియోల్‌లోని లిథియం బ్యాటరీ తయారీ పరిశ్రమలో పేలుడు సంభవించడంతో 22 మంది కార్మికులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో తొమ్మిది కార్మికులు తీవ్రంగా మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక, పోలీసు దళాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించాయి. ఫ్యాక్టరీ రెండో అంతస్తులో సోమవారం రోజున బ్యాటరీల పని తీరును సిబ్బంది పరీక్షిస్తూ.. ప్యాకింగ్ చేస్తుండగా ఒక్కసారిగా అవి పేలాయి. ఆ సమయంలో అక్కడ మొత్తం 102 మంది కార్మికులు విధుల్లో ఉన్నారని.. మృతి చెందిన వారిలో చైనా నుంచి పని కోసం వలస వచ్చిన వారు ఎక్కువ మంది ఉన్నట్లు స్థానిక అధికారి వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తునకు ఆదేశించామని అధికారులు వెల్లడించారు.

భారీగా పెరిగిన అంచనా వ్యయం

458 కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు రూ.5.71 లక్షల కోట్లకు పైగానే ఖర్చు

- కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ సమాచారం

టి మీడియా, జూన్ 25,న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ద్వారా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఖర్చు అంచనాలను మించిపోయాయి. దేశవ్యాప్తంగా మొత్తం 1,817 ప్రాజెక్టుల్లో 458 ప్రాజెక్టులపై రూ.5.71 లక్షల కోట్లకు పైగా అదనపు వ్యయం నమోదైంది. అలాగే, 831 ప్రాజెక్టులు ఆలస్యమయ్యాయి. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ నివేదిక ఈ సమాచారాన్ని వెల్లడించింది. ఈ సమాచారం ప్రకారం.. ఈ ప్రాజెక్ట్‌లలో ప్రతి ఒక్కదాని ఖర్చు రూ.150 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ.ఈ 1,817 ప్రాజెక్టుల అమలుకు తొలుత మొత్తం అసలు వ్యయం రూ.27,58,567.23 కోట్లుగా అంచనా వేయగా.. ప్రస్తుతం వాటి పూర్తి అంచనా వ్యయం రూ.33,29,647.99 కోట్లకు చేరింది. అంటే, అదనంగా రూ. 5,71,080.76 కోట్లు ఎక్కువ అన్నమాట. పూర్తి వ్యయం పెరగటంతో ప్రభుత్వానికి 20.70 శాతం అదనపు ఖర్చవుతుంది. 831 ఆలస్యమైన ప్రాజెక్టులలో, 245 మొత్తం 1-12 నెలల పరిధిలో ఆలస్యంగా ఉన్నాయి, 188 ప్రాజెక్టులు 13-24 నెలలు, 271 ప్రాజెక్టులు 25-60 నెలలు, 127 ప్రాజెక్టులు 60 నెలలకు పైగా ఆలస్యమయ్యాయి. కాగా, జాప్యానికి కారణాలు భూసేకరణ, పర్యావరణ క్లియరెన్స్, ఆర్థిక సమస్యలు, ఒప్పంద, అంతర్గత సమస్యలు, మానవ వనరుల కొరత, వ్యాజ్య సమస్యలని ప్రాజెక్ట్ అమలు ఏజెన్సీలు చెప్పటం గమనార్హం.

18లక్షల సంస్థల మూత..

- కొలువులు పోగొట్టుకున్న 54 లక్షల మంది
- మోడీ పాలనలో కోల్పోయిన ఉద్యోగాలు
- ఎన్ఎస్ఒ రిపోర్టు

టి మీడియా, జూన్ 25,న్యూఢిల్లీ : ఉత్పాదక రంగంలో చట్టబద్ధంగా ఏర్పడని పలు సంస్థలు గత ఏడేళ్ల కాలంలో లక్షలాది ఉద్యోగాలను కోల్పోయాయి. 2015 జులై-2016 జూన్, 2022 అక్టోబర్-2023 సెప్టెంబర్ మధ్య కాలంలో ఈ సంస్థలు 54 లక్షల ఉద్యోగాలను కోల్పోయాయి. అదే సమయంలో 18 లక్షల సంస్థలు మూతపడ్డాయి. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఒ) అందించిన సమాచారం ప్రకారం గత ఏడు సంవత్సరాల కాలంలో చట్టబద్ధంగా ఏర్పడని సంస్థల సంఖ్య 9.3% మేర తగ్గింది. 2022 అక్టోబర్-2023 సెప్టెంబర్ మధ్యకాలంలో ఉత్పాదక రంగంలో 1.78 కోట్ల అనధికారిక సంస్థలు కార్యకలాపాలు సాగించాయి. 2015 జూలై %-% 2016 జూన్ మధ్యకాలానికి వాటి సంఖ్య 1.97 కోట్లుగా ఉండేది. అంటే అనధికారిక సంస్థల సంఖ్య 9.3 శాతం తగ్గిందన్న మాట.ఇదే కాలంలో ఆయా సంస్థల్లో పనిచేసిన కార్మికుల సంఖ్య కూడా తగ్గిపోయింది. 2015-16లో అనధికారిక సంస్థల్లో 3.60 కోట్ల మంది కార్మికులు పనిచేయగా 2022-23 నాటికి వారి సంఖ్య 3.06 కోట్లకు అంటే 15 శాతం మేర తగ్గింది. అనధికారిక రంగంలోని చిన్నచిన్న వ్యాపారాలు, ఒకే వ్యక్తి యాజమాన్యంలో నడిచే సంస్థలు, భాగస్వామ్యాలు%ా% వీటన్నింటినీ చట్టవిరుద్ధంగా ఏర్పడిన సంస్థలుగా పరిగణిస్తారు. ఇవి చట్టబద్ధంగా ఏర్పడినవి కావు. వాణిజ్య రంగంలో కూడా చట్టవిరుద్ధంగా ఏర్పడిన సంస్థల సంఖ్య తగ్గిపోయిందని ఎన్ఎస్ఒ తెలిపింది. 2015 జులై-2016 జూన్ మధ్యకాలంలో 2.30 కోట్ల సంస్థలు ఉంటే 2022 అక్టోబర్-2023 సెప్టెంబర్ నాటికి వాటి సంఖ్య 2.25 కోట్లకు తగ్గింది. ఈ రంగంలో పనిచేసిన కార్మికుల సంఖ్య స్వల్పంగా%ా% 3.87 కోట్ల నుంచి 3.9 కోట్లకు పెరగడం గమనార్హం.



భారత రాజ్యాంగ ప్రతితో ఎంపిగా రాహుల్ గాంధీ ప్రమాణం

టి మీడియా, జూన్ 25,న్యూఢిల్లీ : 'భారత్ జోడో' నినాదాల మధ్య రాజ్యాంగ ప్రతితో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎంపిగా మంగళవారం మధ్యాహ్నం ప్రమాణం చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ వయనాడ్, రాయ్ బరేలీ స్థానాల నుండి ఎంపిగా గెలుపొందిన సంగతి తెలిసిందే. అయితే ఏదో ఒక స్థానాన్ని వదులుకోవాల్సి రావడంతో వయనాడ్‌కి రాజీనామా చేశారు. ఆ స్థానం నుండి రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ మొదటిసారి పోటీ చేయనున్నారు.డిప్యూటీ స్పీకర్ పదవిని ఇండియా ఫోరమ్‌కి ఇస్తే.. స్పీకర్ అభ్యర్థికి ప్రతిపక్షాలు మద్దతు ఇస్తాయని తొలుత రాహుల్ గాంధీ ప్రకటించారు. అయితే కేంద్ర ప్రభుత్వంతో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇండియా ఫోరమ్ తరపున కేరళ కాంగ్రెస్ ఎంపి కె. సురేష్ స్పీకర్ పదవికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. మూడు దశాబ్దాల తర్వాత మొదటి సారిగా లోక్‌సభ స్పీకర్‌పదవి కోసం బుధవారం ఎన్నికలు జరగనున్నాయి.

రౌడీయిజం చేస్తే అదే వారికి చివరి రోజు

- సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు..
- పలు అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం

టి మీడియా, జూన్ 25,కుప్పం : తనపై కుప్పం ప్రజలు ఎప్పుడూ నమ్మకం ఉంచారన్నారు సీఎం చంద్రబాబు. కేబినెట్లో 8మందికి కొత్తవారికి అవకాశం కల్పించామని కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభలో చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తన సొంత నియోజకవర్గం కప్పంలో ఇది తొలిపర్యటన. ఈ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టారు. గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం కుప్పం బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా కుప్పంలో రౌడీయిజం చేస్తే.. అదే వారికి చివరిరోజు అవుతుందని హెచ్చరించారు.కుప్పంను అభివృద్ధికి నమూనాగా తయారు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నియోజకవర్గానికి ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అందులో భాగంగా ఒక్కో గ్రామానికి రూ. 10కోట్లు అభివృద్ధి నిధి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికలు ఎంతో చారిత్రాత్మకం అని వివరించారు. రాబోయే ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. కేబినెట్లో కొత్తవారికి ఎక్కువగా అవకాశం ఇచ్చామన్నారు. అలాగే 8మంది బీసీలకు కేబినెట్లో చోటు కల్పించామని చెప్పారు. కుప్పంలో హంద్రీనీవా నీటితో చెరువులన్నీ నింపుతామన్నారు. వైసీపీకి కాంట్రాక్టర్లపై ఉన్న ప్రేమ రైతులపై లేదని విమర్శించారు. త్వరలోనే కుప్పంకు విమానాశ్రయం తీసుకువస్తామన్నారు. అంతకుముందు శాంతిపురం మండలం చిన్నారి దొడ్డి, జల్లిగాని పల్లి దగ్గర హంద్రీ నీవా కాలువ పనులు చంద్రబాబు పరిశీలించారు. హంద్రీ నీవా కాలువ స్థితిగతులపై ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించారు. ఇంకా చేపట్టాల్సిన పనులు, పూర్తి కావాల్సిన పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శాంతిపురం మండలం శివపురంలో తన సొంత ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు చంద్రబాబు. 2 ఏళ్ల క్రితం చంద్రబాబు ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. 2.1 ఎకరాల స్థలంలో ఈ ఇంటి నిర్మాణం కొనసాగుతోంది. నిర్మాణ పనులపై కాంట్రాక్టర్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏపీ సీఎం. ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిననంతరం ఆర్%ఉ% బి అతిథి గృహంలో పార్టీ నేతలతో సమావేశం అవుతారు సీఎం చంద్రబాబు. అనంతరం ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళనున్నారు.

ఆరోగ్య మిషన్ నిదుల విడుదల చేయండి

- నడ్డాకు రేవంత్ వినతి

టి మీడియా, జూన్ 25, ఢిల్లీ : కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) 2023-24 మూడు, నాలుగు త్రైమాసికాల నిధులు రూ.323.73 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా.. ఎన్‌హెచ్ఎంలో 2024-25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.231.40 కోట్లు మంజురు చేయాలని కోరారు. ఎన్‌హెచ్ఎంకు సంబంధించి కేంద్రం నుంచి రావల్సిన నిధులు ఆలస్యం కావడంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా.. సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాష్ట్ర వాటాతో పాటు కేంద్రం నుంచి రావల్సిన వాటా మొత్తాన్ని 2023 అక్టోబరు నుంచి తామే విడుదల చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్‌హెచ్ఎం కింద తెలంగాణకు రావల్సిన పెండింగ్ నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

దేశ చరిత్రలోనే తొలిసారి..

- స్పీకర్ పదవికి ఎన్నిక.. బరిలో బిర్లా, సురేష్

టి మీడియా, జూన్ 25, ఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ పదవిపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో విపక్షాలు తమ అభ్యర్థిని ప్రకటించాయి. ప్రతిపక్షాల స్పీకర్ అభ్యర్థిగా కె.సురేష్ బరిలోకి దిగుతున్నారు. ఈమేరకు ఆయన నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు ఎన్డీయే తరపున లోక్‌సభ స్పీకర్ పదవికి ఓం బిర్లా నామినేషన్ దాఖలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జూన్ 26న బుధవారం జరగనుంది. స్పీకర్ పదవికి ఎన్నికలు జరగడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. ఇప్పటి వరకు అధికార, విపక్షాల ఏకాభిప్రాయంతోనే స్పీకర్‌ను ఎన్నుకునేవారు. అయితే ఈసారి ఈ సంప్రదాయానికి బ్రేక్ పడే అవకాశం కనిపిస్తోంది.అంతకుముందు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో ఫోన్‌లో మాట్లాడి స్పీకర్ పదవికి మద్దతు కోరారు. స్పీకర్ పదవికి విపక్షాలు మద్దతి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని, అయితే ప్రతిపక్షాలకు డిప్యూటీ స్పీకర్ పదవి దక్కాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అయితే దీనిపై రాజ్‌నాథ్ సింగ్ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి తరుపున సురేష్‌ను బరిలోకి దింపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.

ఇంతకీ కె సురేష్...?

కె సురేష్ 8 సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 1989, 1991, 1996, 1999, 2009, 2014, 2019, 2024లో ఎంపీగా ఎన్నికయ్యారు. కే సురేష్ కేరళలోని మావెలిక్కర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. అత్యంత అనుభవం ఉన్న ఎంపీ అయినప్పటికీ ప్రొటెం స్పీకర్‌గా ఎన్నిక కాకపోవడంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. 1989లో తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2009లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కె సురేష్ అక్టోబర్ 2012 నుండి 2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పని చేశారు.

తెలంగాణ ఎంపిల ప్రమాణ స్వీకారం

టి మీడియా, జూన్ 25, ఢిల్లీ : ఇక తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు ప్రమాణ స్వీకారం చేశారు. కొందరు తెలుగు, మరికొందరు ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లో ప్రమాణ స్వీకారం పూర్తి చేశారు. ఎంపీలు గడ్డం వంశీ కృష్ణ, ధర్మపురి అరవింద్, రఘునందనరావు, కొండా విశ్వేశ్వరరెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి ఇంగ్లీష్‌లో, ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ హిందీలో ప్రమాణం చేశారు. సురేష్ షెట్కర్, ఈటల రాజేందర్, డీకే అరుణ, మల్లు రవి, కుందూరు రఘవీర్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ తెలుగులో ప్రమాణం స్వీకారం కంప్లీట్ చేశారు. ఎంఐఎంచీఫ్, ఎంపీఅసదుద్దీన్ ఉర్దూలో ప్రమాణ స్వీకారంచేశార.

ప్రమాణంస్వీకారం అనంతరం సురేష్‌షెట్కర్, రఘునందన్‌రావు, ఈటల, అసదుద్దీన్, మల్లు రవి, కుందూరు రఘవీర్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కావ్య, బలరాం నాయక్, రామసాయం రఘురాం రెడ్డి జై తెలంగాణ అని నినాదం చేశారు. బీజేపీ కీలక నేత ఈటల రాజేందర్ జై సమ్మక్క సారలమ్మ అని స్లోగన్ ఇచ్చారు. చామల కిరణ్‌కుమార్ రెడ్డి జై లక్ష్మీ నర్సింహ స్వామి అని నినాదించగా, కడియం కావ్య జై భద్రకాళి అని, బలరాం నాయక్ జై తుల్జా భవాని అని నినాదం చేశారు. అసదుద్దీన్, మల్లురవి, కావ్య, రఘురాంరెడ్డి జై భీం అని అన్నారు. ఇదిలా ఉంటే అసదుద్దీన్ ఓవైసీ ప్రమాణ స్వీకారం వివాదానికి దారి తీసింది. ప్రమాణ స్వీకారం అనంతరం ఓవైసీ జై పాలస్తీనా, అల్లాహూ అక్బర్ అంటూ ప్రమాణం స్లోగన్ ఇచ్చారు. నిండు పార్లమెంట్‌లో జై పాలస్తీనా అని ఓవైసీ నినాదం ఇవ్వడంపై పలువురు మంత్రులు, బీజేపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నిబంధనలు పరిశీలించి.. ఓవైసీ నినాదాన్ని రికార్డుల నుంచి తొలగించే విషయాన్ని పరిశీలిస్తానని స్పీకర్ స్థానంలో ఉన్న రాధామోహన్ సింగ్ చెప్పారు.ఇక పార్లమెంట్‌లో తెలంగాణ ఎంపీల ప్రమాణ స్వీకారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిలకించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వివేక్ తెలంగాణ ఎంపీల ప్రమాణాన్ని వీక్షకుల గ్యాలరీ నుంచి చూశారు. లోక్ సభ గ్యాలరీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీని కలిశారు.

రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ..

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టీ మీడియా,జూన్ 25,హైదరాబాద్: రైతు భరోసా పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళిశాఖల అధికారులతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిలిపివేసిన వ్యవసాయ పథకాలు, కారణాలు తెలిపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో మ్యాచింగ్ ద్వారా వచ్చే పథకాలు, నిధులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటల బీమాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు, రాబోయే సీజన్‌కు పంటల బీమాకు సంబంధించి పిలువాల్సిన టెండర్లపై చర్చించారు.రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల్లో ఉన్న వ్యవసాయ కళాశాలలు, ఇప్పటికీ కళాశాలలు లేని జిల్లాల వివరాలు తెలుసుకున్నారు. సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యకలాపాలపై ఆరా తీశారు. వ్యవసాయ కళాశాలలో విత్తన అభివృద్ధి తీరుపై చర్చించారు. రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామని, వ్యవసాయం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. రైతు భరోసాకు సంబంధించి రైతుల అభిప్రాయం ఎలా ఉంది? ఎలా ముందుకు వెళ్తే మంచిది ? అనే విషయాలు రైతుల ద్వారా తెలుసుకుంటే పంచిదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయ సేకరణ చేసి రైతులను భాగస్వాములను చేయాలని, అందులో మంత్రులు పాల్గొంటే కార్యక్రమం మరింత ప్రయోజనాత్మకంగా ఉంటుందన్నారు.డ్రిప్ ఇరిగేషన్‌కు నిధులు నిధులు కేటాయిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా పథకాలకు ఇప్పటివరకు చేస్తున్న ఖర్చు, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రాబోయే రోజుల్లో పెరుగుతున్న బడ్జెట్‌పై సమీక్ష చేశారు. ఆయిల్ ఫామ్ సాగు, నేతన్న చేయూత, నేతన్న బీమా పథకాలు ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలపై చర్చించారు. రాష్ట్ర విభజన చేనేత కార్మికుల జీవితాల్లో వచ్చిన మార్పులపై రా తీశారు. సిరిసిల్ల కో-ఆపరేటివ్ సొసైటీ, టెక్స్‌టైల్ వ్యాపారస్తులు ప్రభుత్వం నుంచి ఏ పద్ధతిలో ప్రయోజనం పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, ఆర్థిక శాఖ అడిషనల్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆదమరిచారో ఇక అంతే సంగతులు

- నగదు సొమ్ములను దోచుకుంటున్నారు
- రాత్రివేళ పార్క్ చేస్తే అంతే సంగతులు

3లో..

కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌లో మంత్రి ప్రత్యేకత

పొంగులేటిపై సీనియర్ల అలక

3లో..

బూడిద పంచాయితీ..

• అంజనేయుడి సాక్షిగా తేల్చుకుందాం: కాంగ్రెస్, బీఆర్ఎస్

టి మీడియా, జూన్ 25,హుజురాబాద్ :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ రాజకీయం రోజు రోజుకు హీటెక్కుతోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతికి పాల్పడుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపలు చేశారు. అదే సమయంలో కాంగ్రెస్ నేతలు సైతం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై అవినీతి ఆరోపణలతో ఎదురుదాడికి దిగారు. ఇవాళ చెల్పూర్ హనుమాన్ ఆలయం దగ్గరికి రావాలని సవాల్ విసిరారు హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ప్రణవ్. టెంపుల్ దగ్గరకు వస్తే అవినీతి ఏంటో నిరూపిస్తామంటూ సవాల్ విసిరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సై అంటూ కాసేపట్లో టెంపుల్ దగ్గరకు వస్తున్నట్లు ప్రకటించారు.నిబంధనలకు విరుద్ధంగా రవాణా అవుతున్న బూడిద పంచాయితీ కాస్తా దేవుని వద్దకు చేర్చేలా చేసింది. కేంద్ర ప్రభుత్వ సంస్థల మధ్య జరుగుతున్న యాష్ సప్లై వ్యవహారం రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష్యంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. వందల కోట్ల స్కామ్ అంటూ ఆయన ఏకంగా బూడిద రవాణా చేసే లారీలను అడ్డుకుని ఆరోపణలకు దిగారు. ఈ వ్యవహారంపై ఆగ్రహించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి లీగల్ నోటీసులు పంపించారు.ఈ నోటీసుల



నేపథ్యంలో కౌశిక్ రెడ్డి మీడియా ముందు సవాల్ విసిరారు. ఎలాంటి అవినీతికి పాల్పడలేదని జూబ్లీహిల్స్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రమాణం చేస్తావా అని ప్రశ్నించారు. మంత్రి పొన్నంపై ప్రభాకర్ పై కౌశిక్ రెడ్డి విసిరిన ఈ సవాల్ పై హుజురాబాద్ కాంగ్రెస్ ఇంఛార్జి వొడితెల ప్రణవ్ కౌంటర్ అటాక్‌కు దిగారు. కౌశిక్ రెడ్డి అవినీతికి పాల్పడ్డాడంటూ ఆరోపణలు చేసిన ప్రణవ్, చెల్పూర్ ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని ప్రతి సవాల్ విసిరారు. మంగళవారం చెల్పూర్ అంజన్న సన్నిధికి రావాలని ప్రణవ్ విసిరిన ఈ సవాలును స్వీకరించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెల్పూరుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు.

రాత్రికి రాత్రే వెలిసిన ఫ్లెక్సీలు..

మరికొన్ని గంటల్లో చెల్పూర్ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రమాణాలకు సిద్ధమవుతున్న క్రమంలో ఆలయ సమీపంలోని రహదారిపై ఫ్లెక్సీలు వెలిశాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో మహబూబాబాద్ కాల్పుల అంశాన్ని ఈ ఫ్లెక్సీల ద్వారా తెరపైకి తీసుకొచ్చారు. అంతేకాకుండా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల రోజున కరీంనగర్ లో జరిగిన లాఠీఛార్జి ఘటనకు సంబంధించిన ఫోటోలను వేసి కౌశిక్ రెడ్డి నోటి దూల ఫలితమంటూ ముద్రించారు. తెల్లవారేసరికి హుజురాబాద్, జమ్మికుంట రహదారిపై వెలిసిన ఈ ఫ్లెక్సీలు సంచలనం కలిగిస్తున్నాయి.

స్వీట్ వార్నింగ్ ఇచ్చిన పోలీసులు...

మరోవైపు పోలీసులు సైతం రాత్రికి రాత్రే తమ వ్యూహాన్ని మార్చేశారు. అంజనేయ స్వామి ఆలయం వద్దకు ఇరు పార్టీల నాయకులు చేరుకుని ఉద్రిక్తత నెలకొనే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టుగా విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇరు పార్టీల నాయకుల సవాళ్ల నేపథ్యంలో పోలీసులు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల నాయకులు స్వీట్ వార్నింగ్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తే మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని కూడా హెచ్చరించినట్టుగా సమాచారం. ఇరు పార్టీల నాయకులు సంయమనం పాటించకుండా అంజన్న ఆలయం వద్దకు వెళ్లే ప్రయత్నం చేస్తే క్రిమినల్ కేసులు పెట్టడంలో వెనకాడేది లేదని స్పష్టం చేసినట్టుగా సమాచారం.ఏది ఏమైనా రామగుండం ఎన్టీపీసీ యాష్ ప్లాంట్ నుండి ఖమ్మం జిల్లా మీదుగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు తరలి వెళ్తున్న బూడిద అవినీతి చుట్టే రాజకీయం చేస్తున్న ఇరు పార్టీల నాయకులు ఆ ఊబిలో చిక్కుకపోయారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

దేశంలోనే రోల్ మోడల్‌గా ఎపి వ్యవసాయ రంగం

• మంత్రి అచ్చెన్నాయుడు

టి మీడియా, జూన్ 25, మంగళగిరి (గుంటూరు) :

దేశంలోనే రోల్ మోడల్ గా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం మంగళగిరి లోని కార్యాలయంలో వ్యవసాయ శాఖ, కో-ఆపరేటివ్ శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు చెప్పిన విధానాన్ని చూస్తుంటే వ్యవస్థలన్నిటిని గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని విమర్శించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సమయంలో వ్యవస్థలను గాడిలో పెట్టడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో మాట్లాడి రెండు రోజుల్లో బ్యాంకర్లతో సమావేశం జరిపి లోన్లు కూడా ఇచ్చే విధానంపై ఆలోచిస్తున్నామని అన్నారు. దేశానికి వెన్నెముక రైతే అని చెప్పే మాటల కన్నా చేతల్లో చేసి చూపించాలని అందుకు చంద్రబాబునాయుడు నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని దేశంలోని అగ్రగామిగా ఆంధ్రప్రదేశ్ ఉండే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అదేవిధంగా 26 జిల్లాల్లో పర్మిషన్ లేకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ హన్ రెడ్డి పార్టీ ఆఫీసులు ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణం చేశారని తెలిపారు. వీటిపై విచారణ చేస్తున్నామని అన్నారు. కేంద్ర కార్యాలయాన్ని చట్ట ప్రకారమే కూల్చి వేయడం జరిగిందని అన్నారు. టిడిపి పాలనలో కక్ష సాధింపు చర్యలు ఉండబోవని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 164 అసెంబ్లీ స్థానాలను రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమికి ఇవ్వడం జరిగింది అన్నారు. ప్రజా తీర్పును శిరసా వహించి ప్రజల కోసం ప్రజా పాలన చేస్తామని అచ్చెన్నాయుడు అన్నారు

టెట్ ఫలితాలు విడుదల

టి మీడియా, జూన్ 25,అమరావతి :

ఎపి టెట్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఎపి టెట్ ఫలితాలతోపాటు తుది కీ ని కూడా రిలీజ్ చేశారు. ఈ లింక్ ద్వారా టెట్ ఫలితాలు తెలుసుకోవచ్చు.. https://cse.ap.gov.in ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6 వరకు టెట్ పరీక్షలు జరిగిన సంగతి విదితమే. ఈ పరీక్షలకు మొత్తం 2,67,789 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 2,35,907 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ %ొ% నిరుద్యోగ టీచర్లు గత మూడునెలలుగా ఎదురుచూస్తున్న ఎపి టెట్ ఫలితాలను ఈరోజు విడుదల చేశానన్నారు. టెట్ లో అర్హత సాధిస్తేనే డిఎస్సీ రాసేందుకు అర్హులు కావడం, డిఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజి ఉండటంతో ఈ ఫలితాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2.35 లక్షలమంది నిరుద్యోగ టీచర్లు ఆతృతగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. టెట్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ కి అందరూ సన్నద్ధం కావాలని కోరుకుంటున్నానన్నారు. ఈ టెట్ లో క్వాలిఫై కాని అభ్యర్థులకు, కొత్తగా బిఈడి, డిఈడి పూర్తిచేసుకున్న వారికి అవకాశం కల్పిస్తూ త్వరలోనే టెట్ నిర్వహించబోతున్నామని లోకేష్ ప్రకటించారు. ఆ తరువాత మెగా డిఎస్సీ ఉండబోతుందని తెలిపారు.

చిరుత పులి దాడిలో మహిళ మృతి

• దాడులతో హడలెత్తుతున్న ప్రజలు

టీ మీడియా, జూన్ 25, మహానంది:

చిరుత పులి దాడిలో మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. మహానంది సిరివెళ్ల మండలాల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో ఉన్న పచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ షేక్. మెహరున్ బి (40) కట్టెల కోసం అడవి ప్రాంతంలో వెళ్లినప్పుడు, చిరుత పులి తల భాగంలో దాడి చేసిందని,ఈ దాడిలో మృతి చెందిందని వారి బంధువులు తెలిపారు. కట్టల కోసం అడవి ప్రాంతంలోకి వెళ్లి, ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో, వారి బంధువులు గ్రామస్తుల సహాయంతో వెళ్లి చూడగా, పులి దాడిలో మృతి చెందిదని తెలిపారు. చిరుత పులి వెనుక నుంచి వచ్చి తల భాగంలో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడడంతో అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. వెంటనే వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు. చలమా రేంజ్ ఆఫీసర్ ఈశ్వరయ్య, డిఆర్ఓ రాజు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.పులి దాడిలో మహిళా మృతి చెందడంతో అక్కడి స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. గత రెండు రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన షేక్ బిబి పై దాడి చేయగా, స్వల్ప గాయాలయి ఆమె ప్రాణాలతో బయటపడింది. ఈ ఘటనను మరవకముందే నేడు రెండవ దాడి కావడం గమనార్హం. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు చిరుతపులి దాడుల నుండి పచ్చర్ల ప్రజలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.గత నెల రోజులుగా చిరుత దాడులు వరుసగా జరుగుతున్నాయని, అటవి శాఖ అధికారులు స్పందించి పచ్చర్ల,మహానంది క్షేత్ర పరిసరాల్లో చిరుత సంచారం అధికంగా ఉందని, అటవీ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జూబ్లీహిల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం

టీ మీడియా,జూన్ 22,హైదరాబాద్ :

జూబ్లీహిల్స్?లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రోడ్ నంబర్ 82లోని ఓ బహుళ అంతస్తు భవ నంలో మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. జర్నలిస్టు కాలనీ బస్టాప్ ఎదురుగా ఉన్న బహుళ అంతస్తుల భవనంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో.. స్థానికులు, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు.

అయితే.. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వల్ల జరగడం తో.. పార్కింగ్ ఏరియాలో మంటలు చెలరేగాయి. మంటలను చూసిన సాఫ్ట్ వేర్ కంపెనీ ఉద్యోగులు వెంటనే బయటకు పరుగులు తీశారు. . ఈ ప్రమాదంపై వెంట నే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది.. మంటలను అదుపు చేశారు. అయితే.. ఇంకా భవనం లోపల, పార్కింగ్, స్టోర్ రూం నుండి పొగలు వస్తున్నాయి. దీంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు.. నిబంధనలకు విరుద్ధంగా భవనం ఓనర్స్ పార్కింగ్?ను.. స్టోర్ రూమ్?గా వాడుతున్నారు. అందువల్ల నే మంటలు చెలరేగాయని అగ్నిమాపక శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తానికి మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని అధికారులు వెల్లడించారు.

కౌశిక హరిని అభినందించిన కేసీఆర్

టీ మీడియా,జూన్ 25,గోదావరిఖని :



రామగుండం కేశోరాం సిమెంట్స్ ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఎన్నికల్లో ఇటీవల బీఆర్ఎస్ ప్యానల్ విజయం సాధించిన నేపథ్యంలో అధ్యక్షులుగా ఎన్నికైన కౌశిక హరి తన కుటుంబ సమేతంగా మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని కలిశారు.ఈ సందర్భంగా కౌశిక హరి కి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి టి.హరీష్ రావు లు కూడా అభినందించారు.

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులలో న్యాయం చేయాలి

టీ మీడియా, జూన్ 25, వనపర్తి బ్యూరో :

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా అన్ని సబ్జెక్టుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ,రోస్టర్ ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని కలెక్టర్,డీఈఓ కు వినతిపత్రం ఇచ్చిన ఎస్సీ ,ఎస్టీ,యుఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కంటే నిరంజనయ్య, ఎంఈఈ రాష్ట్ర నాయకులు గద్వాల కృష్ణ ,బీటీఏ నాయకులు బాలస్వామి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జమ్ములమ్మను దర్శనం చేసుకున్న లోకనాథ్ రెడ్డి

టీ మీడియా, జూన్ 25, వనపర్తి బ్యూరో :

జమ్ములమ్మను దర్శనం చేసుకున్న జడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి , బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ , సబి రెడ్డి వెంకట్ రెడ్డి , టౌన్ అధ్యక్షులు బచ్చు రాము, జమ్ములమ్మ గుడికి మెయిన్ రోడ్ నుంచి సడక రోడ్డు ఏర్పాటు చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో 23వ వార్డు ప్రజలు ఉందే కోటి అంజి , డాక్యుమెంట్ రైటర్ నాగరాజ్, శ్రీనివాస్ గౌడ్, గుడి కమిటీ అధ్యక్షులు రామకృష్ణ వెంకటస్వామి,సందవెంకటేష్, నందిమల్ల రాములు, ఏర్పుల రంగన్న , బాలకృష్ణ, బొలమని నాగేంద్రం, బుచ్చయ్య, సుగుర్ రాములు, నాగశేసమ్మ, నాగలక్ష్మి, మాజీ కౌన్సిలర్ సుమిత్ర, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వీధి దీపాల సమస్యను పరిష్కరించండి

టీ మీడియా,జూన్ 25,గోదావరిఖని :

రామగుండం 20వ డివిజన్ లో వీధి దీపాల సమస్యల పరిష్కారం కోసం కమీషనర్ కు మంగళవారం వినతి పత్రం ఇచ్చిన కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు...రామగుండం నగర పాలక సంస్థ 20 వ డివిజన్ లో వీధి దీపాల సమస్య తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు సంబందిత అధికారులకు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని,కింది స్థాయి సిబ్బంది అడపా దడపా లైట్లు మరమ్మత్తు చేసి పెడుతున్నప్పటికీ ఇ ఇ ఎస్ ఎల్ సంస్థ మెటీరియల్ క్వాలిటీ కాకపోవడంతో ఒకటి,రెండు రోజులకు మించి వెలగడం లేదని, ఇలా డివిజన్ లో చాలా లైట్లు వెలగడం లేదని పై విషయాలన్నిటిపై దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కమీషనర్ ని కోరడమైనదని,వారు త్వరలో సమస్యలని పరిష్కరిస్తామని,అన్నారు. లేని పక్షంలొ ప్రజాందోళన చేస్తామని అన్నారు.

తెలుగు యువకుడి హత్య కేసు....ఒకరు అరెస్ట్

టి మీడియా, జూన్ 25,హ్యూస్టన్ (అమెరికా) :

అమెరికాలో తెలుగు యువకుడి హత్య కేసుకు సంబంధించి పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో ఉన్న ఓ కన్వీనియన్స్ స్టోర్‌లో జరిగిన దోపిడీలో 32 ఏళ్ల తెలుగు యువకుడు హత్యకు గురైన కేసులో పోలీసులు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. 8 నెలల క్రితమే అమెరికాకు వచ్చిన దాసరి గోపీకఅష్ణ జూన్ 21న డల్లాస్ లోని ఫ్లజెంట్ గ్రోవ్ లోని కన్వీనియన్స్ స్టోర్ లో దారుణ హత్యకు గురయ్యారు. ఆయన ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా యాజలి గ్రామానికి చెందినవారు. గోపీకృష్ణను హత్య చేసిన డావోంటా మథిస్ (21) అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. దోపిడీ సమయంలో మథిస్ దుకాణంలోకి ప్రవేశించి కౌంటర్ వద్దకు వచ్చి గోపీకృష్ణను చాలాసార్లు కాల్చి చంపాడు. పారిపోయే ముందు వస్తువులను దొంగిలించాడని పోలీసులు తెలిపారు. పరిస్థితి విషమంగా ఉన్న గోపీకృష్ణను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మథిస్ ను మొదట అరెస్టు చేసి దోపిడీ అభియోగాలు మోపారు. కానీ గోపీకృష్ణ మరణం కారణంగా ఈ అభియోగాన్ని హత్య కేసుగా పోలీసులు అప్ గ్రేడ్ చేశారు. మెస్క్విట్ పోలీసుకు చెందిన సార్జెంట్ కర్టిస్ ఫిలిప్ మాథిస్ ప్రవర్తనను చాలా విచిత్రమైనదిగా అభివర్ణించారు. జూన్ 20న వాకో సిటీలో జరిగిన మరో కాల్పుల కేసులో కూడా మాథిస్ పై అభియోగాలు నమోదయ్యాయి. మహమ్మద్ హుస్సేన్ (60)పై అతడు చాలాసార్లు కాల్పులు జరిపాడు. కాగా, గోపీకృష్ణ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి అక్కడి భారత కాన్సులేట్ కుటుంబ సభ్యులతో సంప్రదింపులు చేస్తోంది. గోపీకృష్ణ పార్థివదేహాన్ని భారత్ లోని ఆయన స్వగ్రామానికి తరలించడానికి వీలుగా తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) ప్రతినిధులు, కుటుంబ సభ్యులు కాన్సులేట్ తో కలిసి పనిచేస్తున్నారు. పోలీసు శవపరీక్షలు, అవసరమైన ఫార్మాలిటీస్ అన్నీ పూర్తయ్యాయని, మంగళవారం నాటికి మృతదేహాన్ని తరలించేందుకు ప్రాధాన్యమిస్తున్నామని కాన్సులేట్ స్పష్టం చేసింది. నైట్ షిఫ్టులో పనిచేసే కన్వీనియన్స్ స్టోర్ క్లర్క్ పై దాడి జరగడం ఇది రెండోసారి. ఈ ఘటన డల్లాస్, పరిసర ప్రాంతాల్లోని భారతీయ సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. గోపికృష్ణకు భార్య, కుమారుడు ఉన్నారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

నిబంధనలకు విరుద్ధంగా తైబజార్ వేలం

• అడ్డుకున్న బిఆర్ఎస్ కౌన్సిలర్స్ నిలిపివేయాలని డిమాండ్

టీ మీడియా, జూన్ 25, వనపర్తి బ్యూరో :

తైబజార్ వేలం , పైసలు వసూల్లు నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారని బి.ఆర్.ఎస్ అడ్డుకొని వేలం పాట రద్దు చేయాలని పేద ప్రజలు చిరు వ్యాపారుల దగ్గర తై బజార్ పేరుతొ పైసలు వసూళ్ చేసే ప్రక్రియ వెంటనే నిలిపి వేయాలని కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ కౌన్సిలర్స్ మాట్లాడుతూ మూడు రోజుల ముందు కౌన్సిల్ అందరికీ నోటీసులు ఇచ్చి పట్టణములో ప్రచారం నిర్వహించి వేలం నిర్వహించాలి అని నిబంధనలు చెబుతున్న వేలం పాటపాడే కాంట్రాక్టర్ లతో కుమ్మక్కై వేలం పాట నిర్వహించడాని నిరసించారు. ప్రస్తుతం వేలం నిర్వహించకుండా మునిసిపల్ జవాన్ల తో తైబాజార్ డబ్బులు వసూలు చేస్తు కొంత ప్రజాప్రతినిధులు, అధికారాలు తీసుకొని మున్సిపాలిటీకి నష్టం కలిగిస్తున్నారాని ఇప్పటికీ కూడా నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారని బి.ఆర్.ఎస్ ఆరోపించింది. కాబట్టి వేలం పాట రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కమిషనర్ స్పందిస్తూ నిబ్బంధనల ప్రకారం నిర్వహిస్తం వేలం పాట రద్దు అని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్,కంచె.రవి,మాజీ కౌన్సిలర్ తిరుమల్, స్టార్.రహీమ్ పాల్గొన్నారు.

నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలి

టీ మీడియా, జూన్ 25, వనపర్తి బ్యూరో :

పట్టణములో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిధులు తీసుకొచ్చి రోడ్ల విస్తరణ కార్యక్రమం దాదాపు 90శాతం పూర్తి చేయడం జరిగింది. ఎన్నికలు జరిగి 7నెలల కాలం కావస్తున్నా నేటికీ 10శాతం పనులు నేటి ప్రభుత్వం నిధులు ఉన్నా ప్రారంభించటం లేదు.ఇందులో బ్యాలెన్స్ 9కిలోమీటర్లు పెబ్బేరు రోడ్డు పనులు,పానగల్ రోడ్డు విస్తరణ పనులు,పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు. ఈ అభివృద్ధి పనులు నిధులు ఉన్నా ఎక్కడ వేసిన గొంగడి మాదిరిగా అక్కడే ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరు ఉండి ఆగిపోయిన పనుల గూర్చి ఇటీవల మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కలెక్టర్ నీ కలసి వినతిపత్రం సమర్పించారు. అట్టి పెండింగ్ పనులు శాఖాపరంగా మీకు బి.ఆర్.ఎస్ పార్టీ తరపున మీకు వినతి పత్రం ఇస్తున్నాము. కాబట్టి వెంటనే పై సూచించిన పెండింగ్ పనులు ప్రారంభించాలని బి.ఆర్.ఎస్ పార్టీ విజ్ఞప్తి చేశారు . నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు మంగళవారం రోడ్లు భవనాలు శాఖ సీతారామస్వామి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి .శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,కౌన్సిలర్స్ బండారు.కృష్ణ,నాగన్న యాదవ్,కంచె.రవి నాయకులు ఉంగ్లమ్. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,స్టార్.రహీమ్, జాత్రు నాయక్,నీలాస్వామి పాల్గొన్నారు.

విమానాశ్రయంలో రూ.59 లక్షల బంగారం పట్టివేత

టి మీడియా, జూన్ 25,హైదరాబాద్:

హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని పట్టుకున్నారు. విమానంలో వచ్చిన ఓ ప్రయాణికుడు తన మలద్వారంలో పసిడిని దాచుకున్నాడు. సదరు ప్రయాణికుడు అబుదాబి నుంచి వచ్చాడు. విమానాశ్రయంలో దిగిన అతనిపై పోలీసులకు అనుమానం వచ్చింది. దీంతో అతనిని ప్రశ్నించారు. ప్రయాణికుడి నుంచి దాదాపు రూ.59 లక్షల విలువ చేసే 806 గ్రాముల బంగారాన్ని గుర్తించారు. దీనిని అతను అక్రమంగా తీసుకువస్తున్నట్లు గుర్తించారు. కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు.

వీధి దీపాలను ప్రారంభించిన ఎంపీపీ రవీందర్ గౌడ్

టీ మీడియా, జూన్ 25. జిన్నారం :

మండలం వావిలాల గ్రామంలో పీర్న చెరువు కట్టపై వీధి దీపాలను (స్ట్రీట్ లైట్స్) గ్రామస్తులతో కలిసి జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ ప్రారంభించారు. వావిలాల జంగంపేట్ జిన్నారం గ్రామాల రాకపోకలపై వాహనదారులకు పాదచారులకు రైతులు ఆనంద వ్యక్తం చేశారు. ఎన్నో రోజుల కలను ఎంపీపీ సహకారంతో స్ట్రీట్ లైట్ ప్రారంభించడం సంతోషకరమని అన్నారు పిటి దీపాలు అందుబాటులోకి తీసుకొచ్చిన ఎంపీపీ గారికి వావిలాల జంగంపేట జిన్నారం వివిధ గ్రామాల ప్రజలు ఎంపీపీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బూమని వెంకటేష్ మాజీ వార్డ్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ప్రకాష్ గౌడ్ భిక్షపతి ముదిరాజ్ నరేష్ కుమారి శీను వాళ్యోదీన్ ప్రవీణ్ వీరేష్ కృష్ణ జీతి గ్రామ పెద్దలు నాయకులు యువకులు పాల్గొన్నారు.

శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

టీ మీడియా, జూన్ 25, గోదావరిఖని ప్రతినిధి:

భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాజపా రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఈనెల 23 నుంచి జూలై 6వ తేదీ పలు కార్యక్రమాలునిర్వహించనున్నట్లు తెలిపారు. గోదావరిఖని లక్ష్మీనగర్ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్ ఆధ్వర్యంలో కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. రామగుండం నియోజకవర్గంలో ప్రతి బూత్ లెవెల్ లో బూతు అధ్యక్షులు రెండు రోజులపాటుగా మొక్కలు నాటే కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని సూచించారు. మూడుసార్లుగా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిందంటే కేవలం శ్యాంప్రసాద్ ముఖర్జీ త్యాగ ఫలితమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు సుల్వ లక్ష్మీ నరసయ్య, మహిళా మోర్చా లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు అపర్ణ, అందే రాజకుమార్, మెరుగు శ్రీనివాస్, మురళి,గంధం అజయ్ కుమార్, స్వామి, దాసరి ఉష, ఇందారం లక్ష్మి, నందన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు విందు...వినోదం

**టీ మీడియా, జూన్ 25, గోదావరిఖని

ఆదమరిచారో ఇక అంతే సంగతులు

- నగదు సొమ్ములను దోచుకుంటున్నారు
- రాత్రివేళ పార్క్ చేస్తే అంతే సంగతులు

టి మీడియా, జూన్ 25,హైదరాబాద్:

నేషనల్ హైవే 65 ,ఇటీవలి కాలంలో ఆ రహదారిపై దారి దోపిడీ దొంగలు రెచ్చిపోతున్నారు. ఈ మార్గంలో రోజురోజుకు దొంగతనాలు ఎక్కువ అవుతున్నాయి. గత నెలన్నర రోజులుగా ఈ తరహా ఘటనలు ఎక్కువ కావడంతో రాత్రిపూట ప్రయాణించే వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ హైవేపై అర్ధరాత్రి ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నారు.ఇది నేషనల్ హైవే 65. దేశంలోనే అత్యంత వాహనాల రద్దీ కలిగిన హైవేగా దీనికి పేరు ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 181 కిలోమీటర్ల మేర ఈ హైవే విస్తరించి ఉంది. నిత్యం వాహనాల రద్దీతో ఉండే ఈ హైవేపై దోపిడీ దొంగతనాలు జరుగుతున్నాయి. ఆదమరిచి హైవే వెంట పార్క్ చేసి పడుకుంటే మాత్రం అంతే సంగతులు. సాధారణ వ్యక్తుల మాదిరిగానే వచ్చి కత్తులతో బెదిరించి అందిన కాడికి దోచుకుంటున్నారు. వాహనాలను ఆపి దోపిడీ చేస్తున్నారు. కొన్ని రోజులుగా రహదారిపై దొంగతనాలు, దోపిడీలు విపరీతంగా పెరిగిపోయాయి. రాత్రిపూట ప్రయాణాలు అంటేనే వాహనదారులు వణికిపోతున్నారు. తాజాగా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం వద్ద హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్తున్న వాహనదారులు.. అలసిపోయి స్వాతి హెూటల్ వద్ద పక్కకు పార్కు చేసి నిద్రపోయారు. ఇది అదునుగా భావించిన దోపిడీ దొంగలు కారులో రెండు లక్షల రూపాయలను ఎత్తుకెళ్లారు. ఈ ఘటనతో హైవేపై దోపిడీ దొంగల కలకలం రేపింది.

రాత్రివేళ పార్క్ చేస్తే అంతే సంగతులు..

చీకటి పడితేచాలు హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు దాబాల ముందు పార్క్ చేయాలంటేనే భయపడిపోతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని బాంబేలేత్తుతున్నారు. గత నెల 18న ఏపీ నుంచి సరకును హైదరాబాద్‌లో దిగుమతి చేసి తిరిగి వెళ్తున్న క్రమంలో అలసిపోయి కట్టంగూరు మండలం ఎర్రసానిగూడెం వద్ద పార్కింగ్ స్థలంలో ఆపిన మినీ డీసీఎం డ్రైవర్ హత్యకు గురయ్యాడు. దుండగులు అతని కాళ్లను కట్టేసి, గొంతు నులిమి దారుణంగా హత్య చేసి అవతలి వైపు రహదారి పక్కన పడేశారు. మే 19 తేదీన అదే ప్రాంతంలో ఆగి ఉన్న లారీ నుంచి 250 లీటర్ల డీజిల్‌ను దొంగతనం చేశారు. 23వ తేదీన కట్టంగూర్ మండలం అయిటిపాముల వద్ద మరో దొంగతనం చేశారు. ఈ నెల 9న తెల్లవారుజామున ఏపీ నుంచి హైదరాబాద్ వెళ్తున్న తూర్పుగోదావరి జిల్లా వాసులు ప్రయాణంలో అలసిపోయి చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద సర్వీసు రోడ్డులో కారు ఆపారు. అందులో నిద్రిస్తున్న వారిపై ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి దాడి చేశారు. ప్రయాణికుల దగ్గర ఉన్న సుమారు 10 తులాల బంగారాన్ని అపహరించారు.జాతీయ రహదారి ప్రయాణంలో అలసిపోయి రహదారి పక్కన వాహన దారులు విశ్రాంతి తీసుకుంటున్నారు. భారీ వాహనాలు లారీ డ్రైవర్లు అయితే హైవే వెంట ఉన్న బస్సులో విశ్రాంతి తీసుకుంటారు. వీరిని దోపిడి దొంగల ముఠా టార్గెట్?గా చేసుకొని దోపిడీ చేస్తుంది. ఇలా పార్క్ చేసిన వాహనాల దగ్గరికి వెళ్లి ప్రయాణికులను లారీ డ్రైవర్లను కత్తులతో బెదిరించి నగదు సొమ్ములను దోచుకుంటున్నారు.

ఈ ప్రాంతాల్లోనే దోపిడీలు ఎక్కువ..

జాతీయ రహదారిపై ఉమ్మడి జిల్లా పరిధి ప్రారంభమయ్యే చౌటుప్పల్ మండలం మల్కాపురం నుంచి కోదాడ మండలం కొమరబండ వరకు పోలీసులు రాత్రి పూట నిత్యం పెట్రోలింగ్ చేయాల్సి ఉంటుంది. ఎక్కువగా చౌటుప్పల్, కట్టంగూరు, నార్కట్పల్లి, కేతేపల్లి పరిధిలోనే ఇటీవల నేరాలు జరుగుతున్నాయి. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ఈ జాతీయ రహదారిపై దోపిడీ దొంగతనాలు జరుగుతుండడంతో హైవేపై పోలీసుల నిఘా కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు నెలలుగా ఎన్నికల్లో విధుల్లో బిజీగా ఉన్న పోలీసులు హైవేపై నిఘా పెట్టడంలో కొంత నిర్లక్ష్యం వహించారు. దీనికి తోడు జాతీయ రహదారి నిర్మాణ సంస్థ జిఎంఆర్ కూడా రాత్రులు పెట్రోలింగ్?ను నిర్లక్ష్యం చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని రోజులుగా రహదారిపై దొంగతనాలు, దోపిడీలు విపరీతంగా పెరిగిపోయాయి. జాతీయ రహదారిపై పోయేవారికి ఇటు ప్రమాదాల నుంచి ఆటు దారి దోపిడీ దొంగల నుంచి రక్షణ లేకుండా వాహనదారులు వాపోతున్నారు. వరుస దొంగతనాలు జరగడంతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. రహదారిపై పెట్రోలింగ్ పెంచి దొంగతనాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

పోలీసులకు ఛాలెంజ్‌గా మారిన హైవే దోపిడీలు..

జాతీయ రహదారిపై దారి దోపిడీలు, దొంగతనాలను పోలీసులకు ఛాలెంజ్‌గా మారాయి. హైవేపై జరుగుతున్న దారి దోపిడీలను సీరియస్?గా తీసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇప్పటికే కొన్ని ఆధారాలు సేకరించారు. నిందితులు ఉపయోగించిన బైకులు, దోపిడీలు చేసే విధానం ప్రకారం ఒక అంచనాకు వచ్చారు. దొంగతనా ల్లో ఆరితేరిన ముఠా.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దారి దోపిడీలు, దొంగతనాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు. హైవేపై దోపిడీ దొంగతనాలు జరగకుండా నివారణ చర్యలు, నమోదైన కేసులను చేదించేందుకు నాలుగు టీమ్?లను ఏర్పాటు చేశామని పోలీసులు చెబుతున్నారు.

హైవేపై నిఘా పెంచాం.. పోలీసులు

జాతీయ రహదారిపై దారి దోపిడీలు, దొంగతనాలపై నల్గొండ జిల్లా పోలీసులు నిఘా పెంచి దర్యాప్తు ముమ్మరం చేశారు. రాత్రి పూట జాతీయ రహదారిపైనా పెట్రోలింగ్ పెంచామని పోలీసులు తెలిపారు. ప్రజలెవరూ భయపడాల్సిన అవసరం లేదని, హైవేపై నిఘాను మరింత పట్టిష్టం చేస్తామని పోలీసు అధికారులు చెబుతున్నారు.

రహదారి మరమ్మత్తులను పర్యవే క్షించిన ఎంపీపీ రవీందర్ గౌడ్

టీ మీడియా, జూన్ 25, జిన్నారం :

మండలం శివనగర్ నుండి కంజర్ల వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసమై బస్సులు రాక ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు రవాణా సంస్థలకు తీవ్ర ఇబ్బంది కలగడంతో ఎంపీపీ రవీందర్ గౌడ్ క్రషర్ యాజమాన్యాలతో మాట్లాడి రహదారి మరమ్మత్తులను పనులను దగ్గరుండి చేపించడం జరిగింది. మరమ్మత్తుల పనులతో శివనగర్ రాలకత్వ సొలక్ పల్లి నర్సాపూర్ వెళ్లే ప్రజలు విద్యార్థిని విద్యార్థులు వాహనదారులు ఎంపీపీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తుల మహేష్ జింకల రవి సత్యనారాయణ రవీందర్ రాజు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు

పుట్టినరోజు సందర్భంగా కుర్చీల వితరణ

టీ మీడియా,జూన్ 25,ఓదెల:

పెద్దపెల్లి జిల్లా,ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమైక్యలో విఓఏ ల మరియు వివో అధ్యక్షురాలతో సమావేశం ఏపీఎం మరియు ఎమ్మెస్ అధ్యక్షురాలు, అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో చిరంజీవి కావటి జ్ఞానేశ్వరి, పుట్టినరోజు సందర్భంగా 55 కుర్చీలను మల్లికార్జున మండల సమైక్యకు అందజేయడం జరిగింది,కాబట్టి జ్ఞానేశ్వరినీ ఎమ్మెస్ నుండి సన్మానించడం జరిగినది, ఈ సందర్భంగా జ్ఞానేశ్వరి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల అనేటివి 1994 లో మొదలయ్యి అనాధి కాలంలోనే 2002 సంవత్సరంలో అప్పటి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సంఘాలకు గుర్తింపు ఇచ్చి వెలుగు ప్రాజెక్టు గా నామకరణం చేసినాడు ఆ రోజుల్లో ఒక సంఘానికి అప్పు కావాలంటే ఐదు నుండి 15వేల మించి ఇచ్చేవారు కాదు,తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రిగా ఏర్పడ్డ తర్వాత కొంతమేర లోన్లు పెంచుతూ పావలావడ్డీ కి రుణాలు ఇస్తూ వచ్చారు ఆ తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు,ముఖ్యమంత్రిగా ఏర్పడ్డ తర్వాత 5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఒక్కో సంఘానికి ఎటువంటి శూరిటి లేకుండా వడ్డీ లేని రుణాలు ఇచ్చేవారు,ఇప్పటి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 5 లక్షల నుంచి 20 లక్షల వరకు సంఘానికి అప్పుగా ఇస్తున్నారు, ఎన్ని ప్రభుత్వాలు ఎంతో కొంత చేసుకుంటూ వస్తున్నవి అయినను ఇంకా స్వశక్తి సంఘాలు ఎంతగానో ఎదగవలసిన అవసరం ఉన్నదని దానికి ఇప్పుడున్న ప్రభుత్వం కూడా ఇంకా అండదండగా ఉంటూ ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను,అదేవిధంగా మండలంలో 1040 సంఘాలు 41 గ్రామ సంఘాలు ఉన్నాయని మండలంలోని మొత్తం మహిళా సభ్యుల సంఖ్య 10400 మంది సభ్యులు సంఘాలలో ఉన్నారని,స్త్రీ అనుకుంటే ఎలాంటి పనిలోనైనా ముందుండి ఈ కుటుంబాన్ని నడిపించగల శక్తి సామర్థ్యాలు ఉన్నాయని, కలిసికట్టుగా ఉంటూఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కోరుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య పాలక వర్గం సభ్యులు రజిత,లలిత,జ్యోతి,ప్రేమలత ,ఏపీఎం లతా మంగేశ్వారి,సీసీ లు మారేళ్ళ శ్రీనివాస్,పాలితం మల్లయ్య, ఓజ్జె కొమురయ్య, విజయ,రాజకుమారి,ఆపరేటర్ పవన్,అకౌంటెంట్ భవాని లతో పాటు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు,విఓఏ లు పాలోన్నడం జరిగింది.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

టీ మీడియా జూన్ 25 గోదావరిఖని ప్రతినిధి:

గోదావరిఖని గాంధీనగర్ కి చెందిన బైరి సతీష్ పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. బైరి సరోజన, సత్యం తల్లిదండ్రుల మూడో కుమారుడు సతీష్. ఆయనకు నాలుగేళ్ల కిందట హారికతో వివాహం జరిగింది. భార్య, భర్తలు నిత్యం గొడవపడేవారు. మీరు ఇరువురి మధ్య దూరం పెరిగిపోయింది. దీంతో మనస్థాపానికి చెందిన సతీష్ పురుగుల మందు తాగి ఇంటికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. విషమించి మృతి చెందాడు. మృతుని తల్లి సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సమ్మయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి

- యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఏ రాజశేఖర్ గౌడ్

టీ మీడియా, జూన్ 25, వనపర్తి బ్యూరో :

నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేస్తున్న రాష్ట్ర బీజేవైఎం నాయకులపై అక్రమ కేసులకు నిరసనగా జరిగిన దాడిని నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో యువ మోర్చ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఏ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలోరాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమం పోలీసులు అడ్డుకోవడం జరిగింది దానికి దీటుగా రోడ్డుపై బైఠాయించి బీజేవైఎం బిజెపి కార్యకర్తలు ధర్నా నిర్వహించడం జరిగింది. యువ మోర్చ నాయకులకు పోలీసులకు తోపులాట జరగీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది పోలీసులని అలాగే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. కచ్చితంగా యువకులను నిరుద్యోగులను కూడా కట్టుకొని యువ మోర్చా గ్రామ గ్రామాన నిరుద్యోగ సమస్యల మీద కదం తొక్కి కొత్త ఉద్యమాలకు నాంది పలుకుతుందనిహెచ్చరిస్తున్నాం . కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ , జిల్లా కార్యదర్శి చిత్తరి ప్రభాకర్ , పట్టణ అధ్యక్షుడు బచ్చురాము , రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, జిల్లా ఉపాధ్యక్షులు అరవింద్, ఐటీ సెల్ కన్వీనర్ శివ నాయుడు, మోర్చా పట్టణ అధ్యక్షుడు రాజు, జిల్లా నాయకులు ఉపేందర్ , చాణక్య సాయి, నరేష్, పవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌లో మంత్రి ప్రత్యేకత

- పొంగులేటిపై సీనియర్ల అలక

టి మీడియా, జూన్ 25,హైదరాబాద్:

ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్న రాజకీయ ప్రకంపణల్లో ఆయనే కీలకం. ఎక్కడ ఎవరు కండువా కప్పుకున్నా ఆ మంత్రి లేకుండా మంత్రాంగం ముందుకు జరగడం లేదన్న చర్చ జోరుగా నడుస్తోంది. ప్రతి ఆకర్ష్?లో ఆయన అపరేషన్ ఉండాల్సిందే అంటున్నారు కొందరు. జిల్లాతో సంబంధం లేకుండా ఎవరి జాయినింగ్ అయినా ఆయనే దగ్గరుండి అపరేషన్ కంప్లీట్ చేస్తున్నారట. ఇంతకీ ఏవరా లీడర్.. ఏంటా కథ.? ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆ మంత్రి కీలకంగా మారారు. ఎక్కడ ఏ జాయినింగ్ జరిగిన ఆ మంత్రి కనుసన్నల్లోనే అది పూర్తి అవుతుంది. జాయిన్ చేసుకునేది సీఎం అయినా దాని వెనుక ఉండేది మాత్రం ఖమ్మం జిల్లా మంత్రి పోంగులేటి అనే వార్త జోరుగా ప్రచారం జరుగుతోంది. అవును ఈ ప్రచారానికి రోజు రోజుకు బలం చేకూరుతూనే ఉంది. ఎందుకంటే ఆ మంత్రి ఇంఫ్లూయిన్స్ ఆ రేంజ్?లో ఉంది. ఆయన లేకుండా ఒక్క జాయినింగ్ కూడా జరగడం లేదంటే మంత్రి ఏంత పవర్ ఫుల్ అనేది అర్థం చేసుకోవచ్చు.

ఆపరేషన్‌లో పోంగులేటి ..

ఇక ఈ మధ్య తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ అపరేషన్ ఆకర్ష్ ప్రారంభించింది. దీని కోసం జాగ్రత్తగా ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్?లోకి లాగుతున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకిదిగి కండువాలు కూడా కప్పేస్తున్నారు. కానీ ఈ చేరికల వెనుక అపరేషన్ చేస్తున్నది మాత్రం మంత్రి పోంగులేటి అనే టాక్ ఇప్పుడు పార్టీలో, ప్రభుత్వంలో జోరుగా నడుస్తుంది. దీనికి బలం చేకూరుస్తూనే తాజాగా మాజీ స్పీకర్ పోచారం జాయినింగ్?లో కూడా పోంగులేటి కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. సిఎంతో పాటుగా పోచారం ఇంటికి వెళ్లిన పోంగులేటి.. కండువా కప్పి జాయిన్ చేసుకునే వరకు ఎవరికీ అనుమానం రాలేదు. ఆయన చేరికతో బిఆర్ఎస్ షాక్?కు గురైంది. ఆ షాక్?లో నుండి తేరుకోక ముందే ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్?ను రాత్రి 10 గంటల సమయంలో పోంగులేటి సీఎం ఇంటికి తీసుకెళ్లి కాంగ్రెస్ కండువా కప్పించారు.బిఆర్ఎస్?కు అత్యంతవిధేయుడుఅయినసంజయ్అపరేషన్?ను అసలు పార్టీలో ఎవరికీ డౌట్ రాకుండా ఫినిష్ చేసారు పోంగులేటి. ఇక ఈ రెండు సంఘటనలు ఇప్పుడు స్టేట్ పాలిటిక్స్?లో హాట్ టాఫిక్?గా మారాయి. పోంగులేటి సంజయ్ వ్యవహరంలో జీవన్ రెడ్డి హర్ట్ అయినా కూడ లైట్ తీసుకోని మరి సంజయ్?ని తన చాంబర్?లోకి పిలిపించుకోని సపోర్ట్ చేశారట మంత్రి పోంగులేటి. ఇక ఇప్పటికే బిఆర్ఎస్ నుండి జాయిన్ అవ్వాలి అనుకున్న పలువురు ఎమ్మెల్యేలు కూడా వయా పోంగులేటి నుండి పోవడమే బెటర్ అని ఫీల్ అవుతున్నారట. జిల్లాలో ఎవరు ఫీల్ అయినా యూ డోంట్ కేర్ ఐ విల్ దేర్ అంటున్నారట మంత్రి పోంగులేటి. దీంతో అధికార పార్టీ తీర్థం పుచ్చుకుందాం అనుకుంటున్న ఎమ్మెల్యేలకు ఆశాదీపం అవుతున్నారట ఆయన.

పొంగులేటిపై సీనియర్ల అలక..

ఇక ఇప్పుడు జాయినింగ్ ఏదైనా వయా పోంగులేటి అయితేనే బెటర్ అనుకుంటున్నారట పక్కపార్టీ ఎమ్మెల్యేలు. ఇదిలా ఉంటే జిల్లాలలో పొంగులేటిపై కోపంగా ఉన్నారట సీనియర్ మంత్రులు, నేతలు. తమతో సంప్రదింపులు జరపకుండా.. చర్చించకుండా ఎలా జాయిన్ చేసుకుంటారు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. ప్రస్తుతం ఇదే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

బ్లాక్ చేసిన న్యూస్ చానళ్లను పునరుద్ధరించండి: ఢిల్లీ హైకోర్టు

టి మీడియా, జూన్ 25, ఢిల్లీ :

ఏపీలో సాక్షి, టీవీ9, ఎన్టీవీ, 10టీవీ ప్రసారాలను పునరుద్ధరించాలంటూ ఢిల్లీ హైకోర్టు నేడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛను ఎవరూ అడ్డుకోజాలరని న్యాయస్థానం స్పష్టం చేసింది. బ్లాక్ చేసిన చానళ్లను వెంటనే పునరుద్ధరించి, ప్రసారం చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 15 మంది ఎంఎస్ఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ హైకోర్టు తీర్పుపై జాతీయ స్థాయి మీడియా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. న్యూస్ బ్రాడ్ కాస్టర్స్ ఫెడరేషన్ (ఎన్ బీఎఫ్), న్యూస్ బ్రాడ్ కాస్టర్స్ అండ్ డిజిటల్ అథారిటీ (ఎన్ బీడీఏ) ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను స్వాగతించాయి. బ్లాక్ చేసిన న్యూస్ చానళ్లను పునరుద్ధరించాలని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని ఎన్ బీఎఫ్ అభివర్ణించింది. భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం వంటిదని, ఢిల్లీ హైకోర్టు తీర్పుతో ఆ విషయం మరోసారి స్పష్టమైందని వివరించింది. ఆంధ్రప్రదేశ్ లో కొత్త ప్రభుత్వం వచ్చాక కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తీసుకువచ్చారని ఆరోపించింది. ఇక, ఎన్ బీడీఏ స్పందిస్తూ.. ఏ అంశాలు ప్రసారం చేయాలన్న దానిపై న్యూస్ చానళ్లకు స్వతంత్రత ఉంటుందన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని హితవు పలికింది. మీడియా స్వేచ్ఛలో ఎలాంటి జోక్యాలు ఉండరాదని స్పష్టం చేసింది.

ఆసరా పింఛన్లు పెంచాలని రోడ్డెక్కిన వృద్ధులు

- భారీగా ట్రాఫిక్ జాం

టి మీడియా, జూన్ 25,జోగులాంబ గద్వాల :

పింఛన్ పెంచి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఊసే ఎత్తడం లేదని పండుటాకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోనిపాత బస్టాండ్ సమీపంలో గద్వాల రహదారిపై రాస్తారోకోచేపట్టారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. రేవంత్ సర్కారు వచ్చాక నెల ముగుస్తున్నా పింఛన్‌డబ్బులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో రూ.2 వేలు ఉన్న పింఛన్‌ను రూ.4 వేలు, రూ.4 వేలు ఉన్న దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలు అందిస్తామని ప్రకటించిన తర్వాత రేవంత్ సీఎం అయి ఏడు నెలలు కావస్తున్నా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో నెలనెలా మొదటి వారంలోనే పింఛన్లు చేతికి అందేవని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ వచ్చిన కాడి నుంచి డబుల్ చేస్తామన్న పింఛన్ల సంగతి దేవుడెరుగు పాతవి కూడా సమయానికి అందించడం లేదన్నారు. వీరికి బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ధర్నాతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై విజయ భాస్కర్ ఘటనా స్థలానికి చేరుకొని వారితో మాట్లాడి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసిన ప్రధాని మోడీ

టి మీడియా, జూన్ 25, ఢిల్లీ:

ప్రధానమంత్రి రేంద్ర మోదీ మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుతో సమావే శమయ్యారు. మంగళవారం ఢిల్లీలోని త్యాగరాజ్ మార్గ్‌లోని వెంకయ్య నాయుడు నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ జాతీయ ప్రయోజనాలపై అభిప్రాయాలను పంచన్నారు. వీరిద్దరి భేటీపై మోడీ ట్వీట్ చేశారు. తాను వెంకయ్య నాయుడును కలిశానని, ఆయనతో దశాబ్దాలుగా పని చేసే అవకాశం లభించిందని వ్యాఖ్యానించారు. భారతదేశ పురోగతి పట్ల ఆయన వివేకం, అభిరుచిని ఎప్పుడూ ప్రశంసించానని అన్నారు.

గురుభక్తి చాటుకున్న మండల విద్యాధికారి కృష్ణయ్య

- సమాన హెూదా లో ఉన్న గురు,శిష్యులు

టీ మీడియా, జూన్ 25, వనపర్తి బ్యూరో :



ప్రస్తుతం కొత్తకోట, మదనాపురం ఉమ్మడి మండలాలకు మండల విద్యాశాఖ అధికారిగా వ్యవహరిస్తున్న కృష్ణయ్య 1992లో, కొత్తకోటలో షేఖ్ ఫరూఖ్ హుస్సేన్ శిష్యుడు. ఇటీవల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆజ్జకొల్లు గెజిటెడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతి పై వచ్చిన ఫరూఖ్ హుస్సేన్ ని కలిసిన ఏం.ఈ.ఓ. కృష్ణయ్య , ప్రేమతో – గురుభక్తితో పాఠశాలకు వచ్చి తన ఉన్నతికి కారణమైన గురువుని, మనస్ఫూర్తిగా సన్మానించారు. 1992లో తనకు విద్యా బుద్ధులు నేర్పి, మంచి క్రమశిక్షణతో చదువు నేర్పిన తన గురువు, తాను మండల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న పరిధిలోని అజ్జుకొల్లు గ్రామానికి, ప్రధానోపాధ్యాయులుగా రావడం , అత్యంత సంతోషదాయకమని ఈ సందర్భంగా గురువు ఫరూఖ్ హుస్సేన్ కి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. తన ప్రియ శిష్యుడు కొత్తకోట మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య ఎంతో అభిమానంతో, ఆప్యాయతతో, గౌరవభావంతో , తనకు చేసిన సన్మాన కార్యక్రమానికి చూపిన గురుభక్తి కి తాను ఎంతో మురిసిపోతున్నానని, ఇలాంటి శిష్యులు ఈ కాలంలో చాలా తక్కువగా ఉన్నారని కృష్ణయ్యను ఆలింగనం చేసుకొని అభినందించారు. మనసులను పులకింపజేసి, ఆనంద డోలికల్లో తేలియాడిన ఈ శుభ సందర్భ అరుదైన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్ర శేఖర రాజు, రాజారెడ్డి , శ్యాం ప్రసాద్, లక్ష్మీ, ఇందుప్రియ తదితరులు పాల్గొన్నారు.గెజిటెడ్ హెూదాలో ఉన్న గురు శిష్యులు ఇద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు.

శాంతించిన సీనియర్ నేత

- కాంగ్రెస్ లో ఉంటానంటూ ప్రకటన

టీ మీడియా,జూన్ 25,హైదరాబాద్:

తాను కాంగ్రెస్ పార్టీని వదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని, సంజయ్ చేరిక విషయంలో మనస్థాపం చెందానని స్పష్టం చేశారు. తాను ఇప్పుడు ఎమ్మెల్సీగా ఉన్నానన్నారు. ఎమ్మెల్సీ గా అసెంబ్లీకి వెళ్ళే హక్కు తనకు ఉందని..తన కార్యకర్తలు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటానన్నారు. కాగా, బిఆర్ ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరిక విషయం తనకు ముందు చెప్పలేదంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కినుక వహించారు. అసహనంతో పార్టీని విడతానంటూ ప్రకటన కూడా చేశారు.. దీంతో అప్రమత్తమైన కాంగ్రెస్అధిష్టానం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ను జీవన్ రెడ్డి ఇంటికి పంపింది.. ఆ ఇద్దరు నేతలు జీవన్ రెడ్డి తో చర్యలు జరిపారు.. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, తన అభిప్రాయాలను భట్టికి వివరించానని చెప్పారు%%% కార్యకర్తల మనోభావాలను తాను వెల్లడించానని అంటూ తాను కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నట్లు చెప్పారు..ఇక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.."ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీనియర్ నాయకులు. మా అందరికీ మార్గదర్శకులు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుభవాన్ని ప్రభుత్వ నడపడం కోసం తప్పనిసరిగా వినియోగించుకుంటాం.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పది సంవత్సరాలు. కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోస్తూ పార్టీ భావజాలాన్ని చట్టసభల్లో వినిపించిన సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి. ఈ ప్రభుత్వం నడవడం కోసం వారి ఆలోచనలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటాం. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీనియార్టీకి ఎలాంటి భంగం కలిగించకుండా పార్టీ సమచిత ప్రాధాన్యమిస్తూ గౌరవిస్తుంది. సీనియర్ నాయకులను ఎట్టి పరిస్థితుల్లో పార్టీ వదులుకోవడానికి సిద్ధంగా లేదు. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు మనస్థాపం పడితే మేమందరం బాధపడతాం." అని వ్యాఖ్యానించారు.